# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

**TELUGU**

ECHO OF HIS CALL SINCE 1950 · 1969 TO 2029

*India's National Spiritual Newspaper*  ₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXXI  YEAR OF OUR LORD JESUS CHRIST, 2026 JANUARY  No. 02


## THE HOLY BIBLE

Please memorize this portion

**యోవేలు 2:21-26**

21. దేశమా, భయపడక సంతోషించి గంతులు వేయుము, యెహోవా గొప్ప కార్యములు చేసెను.

22. పశువులారా, భయపడకుండి, గడ్డిబీళ్లలో పచ్చిక మొలుచును, చెట్లు ఫలించును, అంజూరపు-చెట్లును, ద్రాక్షచెట్లు సమృద్ధిగా ఫలించును.

23. సీయోను జనులారా, ఉత్సహించి మీ దేవుడైన యెహోవాయందు సంతోషించుడి, తన నీతినిబట్టి ఆయన తొలకరి వర్షమును మీకనుగ్రహించును, వాన కురిపించి పూర్వ-మందువలె తొలకరి వర్షమును కడవరి వర్షమును మీకనుగ్రహించును.

24. కొట్లు ధాన్యముతో నిండును, క్రొత్త ద్రాక్షారస-మును క్రొత్త తైలమును గానుగలకుపైగా పొర్లి పారును.

25. మీరు కడుపార తిని తృప్తిపొంది మీ కొరకు వింత కార్యములను జరిగించిన మీ దేవుడైన యెహోవా నామమును స్తుతించునట్లు నేను పంపిన మిడుతలును గొంగళి పురుగులును చీడపురుగులును అను నా మహా సైన్యము తినివేసిన సంవత్సరముల పంటను మీకు మరల నిత్తును.

26. నా జనులు ఇక నెన్నటికిని సిగ్గు నొందరు.

## ఈ నూతన సంవత్సరములో మీరు పోగొట్టుకొనినదానిని తిరిగి పొందగలరు!

**YOU CAN RECLAIM WHAT YOU LOST IN THIS NEW YEAR!**

సహోదరి. ఏంజెల్





మీకు చాలా సంతోషకరమైన మరియు ఆశీర్వదించబడిన 2026వ సంవత్సరము!

ప్రతిధ్వనించుపిలుపు ప్రధాన-కార్యాలయమునుండి మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క ఆశ్చర్యకరమైన నామములో మీకు శుభములు మరియు ఆశీర్వాదములు.

ఈ నూతన సంవత్సరములో మనము ప్రవేశించియుండగ, మనము సహజముగానే ఏమి జరిగిందో తిరిగిచూస్తాము మరియు మన ముందు ఏమి ఉన్నదో ముందుకు చూస్తాము. కొన్ని సంవత్సరములు యుద్ధములుగా ఉన్నట్లు భావిస్తాము, మరికొన్ని పురోగతి కాలములుగా మారతాయి. 1 దినవృత్తాంతములు 18:1 మనకు జ్ఞాపకము చేయునదేమనగా ఇదియైన తరువాత... దేవుడు దైవిక మలుపులను తీసుకొనివస్తాడు-ఎంతోకాలముగా ఎదురుచూచుచున్న విజయాలు చివరికి ప్రత్యక్షయ్యే క్షణములు.

తరువాయి భాగము 3వ పేజిలో



## ప్రతిధ్వనించు పిలుపు

**క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!**

ప్రతిరోజు 2 నిమిషముల వర్తమానము

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారిచేత ఇంగ్లీషు, హింది, తమిళము మరియు తెలుగునందు

మరియు

తమిళము మరియు ఇంగ్లీషు వర్తమానము మరియు ప్రార్థన

ఆదివారము ఉదయము 8:30 నిమిషములకు మరియు సాయంకాలము 6 గంటలకు

* దయచేసి సబ్‌స్క్రైబ్ చేయండి మరియు షేర్ చేయండి *

# ECHO OF HIS CALL - (Marching towards 60th year)

## from your dearly beloved brother...





... నీ దేవుడైన యెహోవా కన్నులు
సంవత్సరాది మొదలుకొని సంవత్సరాంతమువరకు
ఎల్లప్పుడు దానిమీద ఉండును.

- ద్వితీయోపదేశకాండము 11:12

### మా మిషన్ విధానము

అది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై యున్నది.

ప్రభువునందు ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులారా,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు అమూల్యమైన నామములో మీకు శుభములు తెలియజేయుచున్నాము. మేము మీకు మరియు మీ కుటుంబములకు ఆశీర్వాదకరమైన మరియు అభివృద్ధితో కూడిన నూతన సంవత్సరమును మీరు అనుభవించాలని కోరుకొనుచున్నాము.



సంఘ నాయకుల మరియు పెద్దల సమావేశము

మనలో అనేకులు కష్టములను మరియు ఇబ్బందులను గత సంవత్సరము ఎదుర్కొనియుండవచ్చును. మరియు కొన్ని సమయాల్లో, దేవుడు మౌనముగా ఉన్నట్లుగా కూడ అనిపించి యుండవచ్చును. అయినప్పటికిని మనము శోధనములో పడువుకున్నప్పుడు, యోసేపు అగాధమునుండి రాజభవనమునకు హెచ్చింపబడ్డాడు. దేవుడు వెంటనే అతనిని బాధ సమయాలలో ఓదార్పలేదు, మరియు ఇది తరచుగా మన స్వంత అనుభవములమీద ప్రతిధ్వనించియుండవచ్చును. అయితే ఆయన సంపూర్ణ సమయములో, దేవుడు మిమ్మును హెచ్చించును.

దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు ఆయన బలిష్ఠమైన చేతిక్రింద దీనమనస్కులై యుండుడి. - 1 పేతురు 5:6

ప్రభువు ఈ నూతన సంవత్సరమును పునరుద్ధరణ సంవత్సరముగా చేయునుగాక, మరియు మీకొరకు ఆయన తెరచు నూతన మార్గముల ద్వారా అనేకమైన ఆశీర్వాదములతో ఆయన మిమ్మును నింపునుగాక.

నేను సృజింపబోవు క్రొత్త ఆకాశమును క్రొత్త భూమియు లయముకాక నా సన్నిధిని నిలుచునట్లు నీ సంతతియు నీ నామమును నిలిచియుండును ఇదే యెహోవా వాక్కు. - యెషయా 66:22.

ఈ సంవత్సరములో మా ముందు అనేక పరిచర్యలను మేము కలిగియున్నాము- మానవ శక్తితో మాత్రమే చేయుటకు సంపూర్ణముగా అసాధ్యమైన పనులు. మా ప్రార్థనలలో మేము మిమ్ములను జ్ఞాపకము చేసుకొనుచున్నట్లుగా మీరు కూడ మీ ప్రార్థనలలో మమ్ములను జ్ఞాపకము చేసుకోవాలని కోరుకొనుచున్నాము. నిశ్చయముగా, మీరు ఆశీర్వదించబడుదురు.


HON. EDITOR-IN-CHIEF
Rev. Dr. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.
EX MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.
ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)
EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran
Rev. Dr. William Robert, Ph.D., DD, D.Lit.
EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858
95661 31858
E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.org
YOUTUBE CHANNEL
Echo of His Call


Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) ▫ BIBLECOR - Postal Courses (3 languages) ▫ YouTube Ministry ▫ Online Courses ▫ Theological Correspondence Courses (2 languages) ▫ Church Planting ▫ Nehemiah Bible Colleges ▫ Gospel Printing Press ▫ Great Commission Partners ▫ St. Paul's Matriculation School ▫ Crusades ▫ Community Development

## అచరించుటకు మూడు కీలక సూత్రములు క్రింద ఇవ్వబడ్డాయి.

1. మీ సంఘమును మరియు మీ కాపరిని ప్రేమించుము, అన్ని ఆరాధన కార్యక్రమములకు క్రమము తప్పకుండ హాజరుకమ్ము. హితబోధయందు స్థిరముగా ఉండుము.

2. మీ ప్రార్థన జీవితమునకు ప్రాధాన్యతను ఇమ్ము మరియు దేవుని సన్నిధిలో నిరంతరము నిలిచియుండుము.

3. దేవుడు కృపతో నీకు ఇచ్చిన ఆశీర్వాదములు, ఆర్థిక మరియు ఆరోగ్య ప్రకారముగా సమ్మకముగా ప్రభువును సేవించుము.

మీరు దేవుని కాపుదలను అనందించాలని, ఆయన మంచితనము, మరియు ముందున్న దినములలో తన వాగ్దానములను నెరవేర్చునట్లు మేము దేవుని ప్రార్థించుచున్నాము.

మీ అందరికి కృప తోడుగా ఉండునుగాక!




క్రీస్తుయేసునందు, మీ సేవకుడు,
పాస్టర్. యస్, శ్యామ్ సెల్వ రాజ్.
E.mail : sam@echoofhiscall.org

1వ పేజీ తరువాయి భాగము



దావీదు ఫిలిష్తీయులను జయించి, వారిని లోపరచుకొనెను.

దావీదు ఫిలిష్తీయులతో అనేక సంవత్సరములు శత్రుత్వమును అనుభవించాడు. అయినప్పటికి, దేవుని సంపూర్ణ సమయములో, సమస్తము మారిపోయినది. ఆ వచనము ఒక మార్పును సూచిస్తుంది - వాగ్దానాలు నెరవేరడము ప్రారంభించినప్పుడు, శత్రువులు లోపరచబడ్డారు.

మనము 2026వ సంవత్సరములోనికి అడుగుపెట్టబోవుచుండగా, ఈ వాక్యభాగము దేవుని సమయము ఎప్పటికిని ఆలస్యము కాదని మనకు భరోసా ఇస్తుంది. మనము వాటిని చూడలేకపోయినప్పటికి ఆయన ప్రణాళికలు నిరంతరము నెరవేరుతాయి.

**దేవుడు కార్యము చేస్తే, అది ముగింపు!**




దావీదు ఫిలిష్తీయులను జయించి, వారిని లోపరచి, గాతు పట్టణమును దాని గ్రామములను ఫిలిష్తీయుల వశమున నుండకుండ వాటిని పట్టుకొనెను. - (1 దినవృత్తాంతములు 18:1).

అనేక సంవత్సరములు, ఫిలిష్తీయులు ఇశ్రాయేలీయులను వేధించారు. వారు ఒక నష్టము తరువాత మరొక నష్టమును అనుభవించారు- వారి కుటుంబములు, వారి గుర్తింపు, మందసము, మరియు వారి యాజకుడైన ఏలీని కూడ. ఓటమి వారి గమ్యస్థానముగా కనిపించినది. శత్రువు శక్తివంతముగా కనిపించాడు, మరియు దేవుడు నిశ్శబ్దముగా ఉన్నట్లుగా కనిపించాడు.

అయితే దేవుడు జోక్యము చేసుకొను సమయము వచ్చినది- దేవుడు కార్యము చేసినప్పుడు, ఆయన విజయము ముగింపు.

దావీదు ఫిలిష్తీయులను ఓడించడము మాత్రమే కాదుగాని, అతడు వారిని లోపరచుకున్నాడు అని బైబిల్ సెలవిచ్చుచున్నది-అనగా వారు ఎంతమాత్రము ఇశ్రాయేలీయులకు వ్యతిరేకముగా లేవలేకపోయారు.



మీరు నేడు చూచిన ఐగుప్తీయులను ఇకమీదట మరి ఎన్నడును చూడరు




## అత్యంత ప్రాముఖ్యమైన గమనిక!

భవిష్యత్తులో ప్రతిధ్వనించు పిలుపు తపాలా పంపకములో అనివార్యమైన అంతరాయములు కలుగవచ్చును. ఎటువంటి అంతరాయము కలుగకుండ ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను నిరంతరము పొందుకొనుటకు మీరు కోరుకున్నట్లయితే, దయచేసి మీ పేరు, చిరునామా, ఈ-మెయిల్ మరియు వాట్సాప్ నంబర్ అను మొదలగువాటిని ఉత్తరము, ఈ- మెయిల్, ఫోన్ కాల్ లేక యస్ యమ్ యస్ లేక వాట్సాప్ వర్తమానము ద్వారా వెంటనే పంపించుము.

మీ సహకారము మీకు చక్కగా సేవచేయుటానికి సహాయపడుతుంది!

మా చిరునామా :
ప్రతిధ్వనించు పిలుపు
10, మహమ్మద్ అబ్దుల్లా రెండవ వీధి, పేపాక్, చెన్నై- 600 005, ఇండియా
సెల్: ( + 91) 98412 71858/ 98410 71858 E.mail: sam@echoofhiscall.org

ఫిలిష్తీయులు మాటిమాటికి తిరిగివచ్చారు, అయితే దేవుని శక్తి దావీదు ద్వారా వారిని అణచివేసినది.

ప్రతి దేవుని బిడ్డకు ఇది దేవుని వాగ్దానము. ఆయన మీ యుద్ధములో అడుగుపెట్టినట్లయితే, ఒకసారి మీకు వ్యతిరేకముగా లేచినది మరల లేవదు.

...మీరు నేడు చూచిన ఐగుప్తీయులను ఇకమీదట మరి ఎన్నడును చూడరు. నిర్గమకాండము 14:13- దేవుని అధికారము మరియు తన ప్రజల కొరకు ఆయన విడుదలకు ఇది శక్తివంతమైన జ్ఞాపిక.

మీలోని అనేకులలో, శత్రువు అనేక సంవత్సరములుగా మీ మీద అధికారము కలిగియున్నది- మీసమాధానము, ఆరోగ్యము, ఆర్థిక పరిస్థితులు, సంబంధములు, ఉద్యోగము, కుటుంబము, ప్రమోషన్, ఆశీర్వాదములు. అయితే ప్రభువు ప్రకటించునదేమనగా.

2026 సంవత్సరములో శత్రువు ఏమైతే దొంగిలించినదో దానినంతటిని తిరిగి వెనక్కి తీసుకొను సంవత్సరము! ఆమేన్!

దావీదు అధిగమించి శత్రువును స్వాధీన-ములో ఉంచుకున్నాడు. అతడు ఎంతమాత్రము అధిపత్యమునకు గురి కాలేదు- అతడు విజేత అయ్యాడు. మీరు ఈ సంవత్సరము శత్రు దాడులచేత ఎంత మాత్రము స్వాధీనపరచబడరు అయితే యేసుక్రీస్తు అధికారమునందు నడుచుదురు అని నేను ప్రార్థించు-చున్నాను. మీ పరిస్థితులు, సవాళ్లు, గత సంవత్సర-ములలోని ఓటములు అను మొదలగువాటిని మీరు స్వాధీనములో ఉంచుకుంటారు.

మిడుతలు తినినదానినంతటిని- మీరు తిరిగిపొందుకొను సంవత్సరము ఇది.

మీకు చెందిన దానిని కాపాడటము మాత్రమే కాదు, అయితే పోగొట్టుకొనిన దానిని తిరిగి పొందుకొను సంవత్సరము ఇది.

## దావీదు గాతును తిరిగి తీసుకున్నాడు- విజయమునకు గుర్తు!

ఫిలిష్తీయులను లోపరచుకొన్న తరువాత, దావీదు వారి పట్టణములలో బలమైన మరియు అత్యంత ప్రాముఖ్యమైన పట్టణమైన గాతును తిరిగి తీసుకున్నాడు. హెబ్రీ భాషలో, మెథెగ్ అమ్మా అనగా మాతృనగరము యొక్క కళ్ళెం- స్వాధీనపరచుకొను మరియు అధికారము కలిగిన సింహాసనము. గాతును స్వాధీనపరచుకొనువారు అధికారమును కలిగినవారు.

గాతు గొల్యాతుయొక్క నివాస స్థలము మరియు ఇశ్రాయేలీయులను ఒకప్పుడు భయపెట్టిన దిగ్గజాలు (1 సమూయేలు 17:4, 2 సమూయేలు 21:15-21). అయినప్పటికి దేవుని శక్తికి వ్యతిరేకముగా ఏదియు నిలువలేక పోయినది.

ఒకప్పుడు ఏదైతే ఓటమికి గుర్తుగా ఉండినదో అదే విజయమునకు గుర్తుగా మారినది.

అదేవిధముగా, ఏఏ విషయములలోనైతే ఒకప్పుడు మీరు నష్టమును అనుభవించారో అవే ప్రదేశములు మీ గొప్ప విజయమునకు స్థలములుగా మారిపోతాయి. దేవుడు తన వాగ్దానములను నెరవేర్చుటకు సమర్థుడగినవాడు.

## దేవుడు దావీదుపట్ల ఎందుకు తన అనుగ్రహమును చూపాడు?

దావీదు పరిపూర్ణుడు కాదు. అతడు ఉద్వేగపరుడు, భావోద్వేగపరుడు, లోపభూయిష్టుడు మరియు విరిగిపోయినవాడు... అయినప్పటికి దేవుడు అతనిని నా హృదయానుసారుడైన మనుష్యుడు అని పిలిచాడు (1 సమూయేలు 13:14, అపొస్తలుల కార్యములు 13:22).

అతనికి మరియు అతని తరములకు అనుగ్రహించబడిన అనుగ్రహము వెనుక ఉన్న రహస్యము ఏమిటి?

## 1. దావీదు దేవునికి ప్రాధాన్యత ఇచ్చాడు!

దావీదు దేవుడిని ఎల్లప్పుడు మొదటి స్థానములో పెట్టాడు. ఓటమి సమయములో కూడ, అతని మొదటి స్పందన ఏమిటంటే మారుమనస్సు మరియు తనను తాను అప్పగించుకొనుట.

నీ పరిశుద్ధాత్మను నాయొద్దనుండి తీసి-వేయకుము అని అతడు కేకవేశాడు. (కీర్తనలు 51:11).

మనుష్యుల చేతులలో పడుటకంటె బహువాత్సల్యత కలిగిన దేవుని చేతిలో పడుటకు అతడు కోరుకున్నాడు (2 సమూయేలు 24:14). తన కిరీటము, సింహాసనము లేక ప్రఖ్యాతి కంటె దేవుని సన్నిధికి అతడు ఎక్కువ విలువను ఇచ్చాడు.



నీ పరిశుద్ధాత్మను
నాయొద్దనుండి తీసివేయకుము

శత్రువు దొంగిలించిన వాటిని తిరిగి పొందుకోవాలంటే, సంవత్సర ప్రారంభములోనే మనము కూడ దేవునికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలి- మనము దానిని అర్థము చేసుకొన్నప్పటికి ఆయన సమయ-మునందు విశ్వసించుట.

ఇది మన ప్రార్థనయై ఉండాలి.

నాకు అర్థము కాకపోయినప్పటికి, అర్థము-లేనిదిగా పరిస్థితి ఉన్నప్పటికి, ప్రభువా, మీరు నన్ను నడిపించి స్థిరపరచుము. (సామెతలు 3:5-6)

## 2. దావీదు రాజ్యముమీద మనస్సు కలిగినవాడు

దేవాలయమును కట్టుటకు దావీదును దేవుడు అనుమతించలేదు, అయినప్పటికి సొలొ-మోనునకు కావలసిన వాటినన్నిటిని అతడు సిద్ధ-పరచాడు. అతడు సంపదను సమకూర్చాడు, శాంతి భద్రతలను కల్పించాడు, మరియు తరువాయి తరమునకు పునాదిని వేశాడు.

అతని ఆలోచన వ్యక్తిగత ఘనత కాదు అయితే దేవునికి ఘనత రావడము.

నేటి ప్రపంచములో, అనేకులు గుర్తింపును, అనుచరులను, మరియు కీర్తిని వెదకుదురు. అయితే నిజమైన దేవుని సేవకులు దేవుని రాజ్య వ్యాప్తి కొరకు మౌనముగా పనిచేస్తారు. దేవుడు మీ కనిపించని శ్రమను చూస్తాడు. ఆయన బహుమానమును అనుగ్రహించువాడు.

తరువాయి భాగము 6వ పేజిలో

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను నెరవేర్చుటలో పాలిభాగస్తులు



భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుటకు (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుటకు (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## జనవరి 19 2026 నుండి 2026 ఫిబ్రవరి 18 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✝ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

జనవరి 19 అర్థవంతమైన మరియు ప్రభావవంతమైన క్రిస్మస్ మరియు నూతన సంవత్సరమును మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములలో నిర్వహించుటకు మమ్ములను బలపరచినందుకు.

జనవరి 20. మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాసభాగస్వాములు, గ్రేట్ కమీషన్ భాగస్వాములు, మరియు వారి కుటుంబములపైన దేవుని విస్తారమైన కనికరమును బట్టి.

జనవరి 21. యౌవన మరియు కిడ్‌కేర్ పరిచర్య కొరకు మా గ్లోబల్ విజన్‌ను ఆశీర్వదించినందుకు.

జనవరి 22. మా యూట్యూబ్ పరిచర్య, చేరని వారికి చేరుటలో మా 5 నిమిషముల వర్తమానమును బలపరచి ఆశీర్వదించుచున్నందుకు.

జనవరి 23. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాలలు, మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సుల కార్యక్రమములన్నిటిని బట్టి.

జనవరి 24. మా ముద్రణాయంత్రములో ముద్రించబడి మిషన్‌ఫీల్డులకు పంపించబడుచున్న 16 భాషలలోని మా ప్రచురణలమీద దేవుని ఆశీర్వాదములను బట్టి.

జనవరి 25. మా సీనియర్ పాస్టర్, పలురకములైన పరిచర్యల ద్వారా సువార్తను ప్రకటించుటలో ఆయన కదలని సమర్పణను బట్టి.

జనవరి 26. ప్రతిధ్వనించు పిలుపు ఉద్యోగులు మరియు వారి కుటుంబములను చక్కని ఆరోగ్యముతో మరియు దైవిక కాపుదలతో ఆశీర్వదించు-చున్నందుకు.

జనవరి 27. అన్ని సంఘ కార్యక్రమములలో ఆసక్తితో యౌవనస్థులు చురుకుగా పాలుపంపులు పొందునట్లు ఆశీర్వదించినందుకు.

జనవరి 28. మా భాగస్వాముల ఆర్థిక సహకారము మరియు ప్రార్థనతో మమ్ములను ఆశీర్వదించినందుకు.

జనవరి 29. మా ఉపసంపాదకులు మరియు వారి కుటుంబములను ఆశీర్వదించినందుకు.

జనవరి 30. మా పాస్టర్లు మరియు ప్రధాన సంఘము మరియు శాఖ సంఘముల సీనియర్ నాయకులను ఆశీర్వదించినందుకు.

జనవరి 31. మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములలో మా పిల్లల పరిచర్యలను ఆశీర్వదించినందుకు.

ఫిబ్రవరి 01. మా సీనియర్ పాస్టర్ యొక్క పరిచర్య ప్రయాణాలను ఆశీర్వదించినందుకు.

ఫిబ్రవరి 02. మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములలో మా ఆదివార కార్యక్రమములలో దేవుని వాక్యము యొక్క శక్తి ప్రత్యక్షపరచబడినందుకు.

ఫిబ్రవరి 03. 2026వ సంవత్సరమునకు మా సీనియర్ పాస్టర్‌గారికి నూతన దర్శనమును అనుగ్రహించినందుకు.

## ✝ వీటి కొరకు ప్రార్థించుము.....

ఫిబ్రవరి 04. ఇశ్రాయేలు, పాలస్తీనా మరియు రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య సమాధానము కొరకు.

ఫిబ్రవరి 05. మా సీనియర్ పాస్టర్ రెవరెండ్. యస్. శ్యామ్ సెల్వ రాజ్, మరియు వారి కుటుంబమును సమస్త కీడులనుండి కాపాడునట్లు.

ఫిబ్రవరి 06. అన్ని క్రైస్తవ సంస్థలు మరియు సంఘములమీద దేవుని ఆశీర్వాదము మరియు కాపుదల కొరకు.

ఫిబ్రవరి 07. మా కార్యాలయ సిబ్బంది మరియు ముద్రణాయంత్ర సిబ్బందికి దేవుడు చక్కని ఆరోగ్యము ఇచ్చునట్లు.

ఫిబ్రవరి 08. ప్రపంచ ఆర్థిక మాంద్యము ముగింపునకు వచ్చునట్లు.

ఫిబ్రవరి 09. దేవుని సేవకులు మరియు మిషనరీలకు వ్యతిరేకముగ జరుగుచున్న హింస ముగించబడునట్లు.

ఫిబ్రవరి 10. ప్రపంచమంతట ఉన్న స్త్రీలు మరియు పిల్లల క్షేమము కొరకు.

ఫిబ్రవరి 11. ప్రతిధ్వనించుపిలుపు యొక్క యౌవన మరియు బయటి పరిచర్యల కొరకు.

ఫిబ్రవరి 12. ఈ సంవత్సరము ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యలకు కావలసిన ధననిధులకొరకు.

ఫిబ్రవరి 13. పబ్లిక్ మరియు ప్రభుత్వ పరీక్షల కొరకు సిద్ధపడుచున్న విద్యార్థులకొరకు సఫలత మరియు దైవిక నడిపింపు కొరకు.

ఫిబ్రవరి 14. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల మరియు నెహెమ్యా బైబిల్ కళాశాలల యొక్క విద్యార్థులమీద దేవుని కాపుదలకొరకు.

ఫిబ్రవరి 15. అనారోగ్యము, దారిద్ర్యము మరియు ఆకలినుండి బాధపడుచున్న-వారి విడుదల కొరకు.

ఫిబ్రవరి 16. మత్తు పదార్థములు మరియు చెడుకార్యములు చేయువారు మారుమనస్సు పొంది రూపాంతరము చెందునట్లు.

ఫిబ్రవరి 17. ఈ నెలలో మా అక్కరలన్నిటిని ప్రభువు తీర్చునట్లు

ఫిబ్రవరి 18. మొబైల్ మరియు ఆన్‌లైన్ ఆటలకు బానిసలైన పిల్లలు మరియు యౌవనస్థుల కాపుదలకొరకు.

4వ పేజీ తరువాయి భాగము

పరలోకములోవలె భూమిమీద కూడ దేవుని రాజ్యము రావాలని మీరు కోరుకున్నట్లయితే, మనము రాజ్య దృక్పథాన్ని పెంపొందించుకోవాలి.

మెప్పు ఎవరికి వస్తుంది, ఫేస్‌బుక్ లైక్స్, ఇన్‌స్టాగ్రామ్ అనుచరులు లేక యూట్యూబ్ సబ్‌స్క్రైబర్లు అను మొదలగువాటిని గురించి కాదు. యేసుక్రీస్తు కొరకు సబ్‌స్క్రైబర్లను లేక అనుచరులను సమకూర్చడము కాదు- పని జరగడము గురించి ఇది.

మనము మనల్ని మనం మించి ఆలోచించే సంవత్సరముగా ఈ 2026వ సంవత్సరముగా ఉండాలి-రాజ్యము పట్ల ఉద్దేశము కలిగిన సంవత్సరము.

దేవుని మహిమకొరకు చేయుటకు నీ చేతికి వచ్చిన యే పనినైనను నీ శక్తిలోపము లేకుండ చేయుము(ప్రసంగి 9:10).

## 3. దావీదు అన్ని విషయములలో దేవునికి మహిమను ఇచ్చాడు!

ప్రతి విజయము దేవుని నుండి వచ్చినదని దావీదు గుర్తించాడు.

అతడు దేశములనుండి సంపాదించిన బంగారమును, వెండిని మరియు ఇత్తడిని ప్రభువునకు సమర్పించాడు. ...హదదెజరు సేవకులకున్న బంగారు డాళ్లు దావీదు పట్టుకొని యెరూషలేమునకు తీసికొని వచ్చెను... రాజైన దావీదు....వీటిని యెహోవాకు ప్రతిష్ఠించెను... 2 సమూయేలు 8:7,11.

శత్రువులకు ఒకప్పుడు ఏదైతే గర్వకారణముగా ఉండినదో దానిని దేవునికి సమర్పించాడు-ఇత్తడి సముద్రమును, స్తంభములను మరియు ఇతర పవిత్ర సామాగ్రిని నిర్మించుటకు సొలొమోను కొరకు దానిని విడిచిపెట్టాడు.

కాబట్టి లేఖనము సెలవిచ్చునదేమనగా.

...దావీదు ఎక్కడికి పోయినను యెహోవా అతనిని కాపాడుచుండెను. 2 సమూయేలు 8:6.

దావీదు దేవుడిని ఎంత ఎక్కువగా ఘనపరచాడో అంతకంటే ఎక్కువగా దేవుడు అతనిని ఘనపరచాడు. అతని శత్రువులు కూడ అతనికి కప్పమును చెల్లించారు.

దావీదు హదదెజరు దండు అంతయు ఓడించిన సమాచారము హమాతు రాజైన తోయికి వినబడెను. హదదెజరునకును తోయికిని యుద్ధములు జరుగుచుండెను గనుక దావీదు హదదెజరుతో యుద్ధముచేసి అతనిని ఓడించియుండుట తోయి విని, తన కుమారుడగు యోరాము చేతికి వెండి బంగారు ఇత్తడి వస్తువులను కానుకలుగా అప్పగించి కుశల ప్రశ్నలడిగి దావీదుతో కూడ సంతోషించుటకై అతనిని దావీదు నొద్దకు పంపెను. రాజైన దావీదు తాను జయించిన జనములయొద్ద పట్టుకొనిన వెండి బంగారములతో వీటినిచేర్చి యెహోవాకు ప్రతిష్ఠించెను- (2 సమూయేలు 8.9,10,11).



రాజైన దావీదు బంగారమును, వెండిని మరియు ఇత్తడిని ప్రభువునకు సమర్పించెను

ఈ విధముగా, దావీదు ప్రభువునకు వీటిని సమర్పించెను.

ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులారా, మనము పొందుకొను ప్రతిది దేవునికి సంబంధించినది అని ఈ సంవత్సర ప్రారంభములోనే మనము నిర్ణయించుకుందాము.

ప్రతి సఫలత, ప్రతి అవకాశము, ప్రతి ఆశీర్వాదము దేవునినుండియే మరియు ఆయన కొరకే (యాకోబు 1:17).

దేవుడు మనకు ఇచ్చిన గొప్ప బహుమానమును మనము ఎప్పటికిని మరచిపోవద్దు- ఆయన కుమారుడైన యేసుక్రీస్తు.

మనము నిశ్చయత కలిగి నిలిచియుండాలని ఆయన మన భారమును భరించాడు.

ఆయన మన పాపమును మరియు శాపమును తీసుకొని దానిని మనకు ఆశీర్వాదముగా మలిచాడు.

## మీ పునరుద్ధరణ మరియు విజయ సంవత్సరము!

ప్రియులారా, 2026 మీరు కలిగియున్న దానిని కాపాడు సంవత్సరము మాత్రమే కాదు.

శత్రువు దొంగిలించిన దానిని తిరిగి పొందుకొను సంవత్సరము కూడ.

పోగొట్టుకొనిన నేలను తిరిగి పొందుకొను, సంతోషమును తిరిగిపొందుకొను మరియు విరుగగొట్టబడినదానిని తిరిగి కట్టే సంవత్సరము.

**దావీదువలె, మీరు ఎప్పుడైతే**

దేవునికి మొదటి ప్రాధాన్యత ఇస్తారో

తరువాయి భాగము 9వ పేజీలో

NEHEMIAH BIBLE COLLEGES,
Rush for admission! Chepauk & Santhoshapuram, Velachery Chennai.
Qualification : 10th Standard & above
Diploma in Theology & Bachelor of Theology
Medium : Tamil (Part Time)
Hindi (Residential) (Sponsorship Available)
1969 to 2029 ECHO OF HIS CALL SINCE 1969
Recognised by International Christian Leaders & Senior Pastors for the past 56 years
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## MAIN CHURCH PROGRAMMES

1. Prayer Service : 24 hours
2. **ECHO OF HIS CALL** - Monthly Magazines :English, Tamil, Malayalam, Telugu, Hindi, Kannada, Marathi, Gujarati, Bengali, Odiya, Nepali, Assamese, Punjabi, Urdu, Sinhala & Afrikaans.
3. **BIBLECOR -** Basic Bible Courses (English, Tamil & Hindi)
4. Theological Correspondence Courses: English & Tamil
5. Nehemiah Bible Colleges (Chepauk, Santhoshapuram & Velachery)
6. Branch Churches: Santhoshapuram, Balaji Nagar & Velachery
7. Great Commission Partners (Network of Pastors)
8. Training Programmes – Seminars & Retreats
9. Crusades
10. Literature Distribution and Follow Up
11. Gospel Printing Press - Publications
12. St. Paul's Matriculation School - Village English High School
13. Sunday Schools (Chepauk) : 10.30 a.m. Sunday & (Velachery, Balaji Nagar & Santhoshapuram) 3.00 p.m. Sunday
14. **Early Morning Service : 5.30 a.m. Sunday**
15. **Preliminary Service : 8.00 a.m. Sunday**
16. **Tamil Service : 8.30 a.m. Sunday**
17. **Youth Meeting : 11.00 a.m. Sunday**
18. **Fellowship Lunch : 1.00 p.m. Sunday**
19. **Telugu Service : 4.00 p.m. Sunday**
20. **Hindi Service : 5.00 p.m. Sunday**
21. **Tamil & English Service : 6.00 p.m. Sunday**
22. Feedback Time : 7.30 p.m. Sunday
23. Women's Prayer : 5.30 p.m. Wednesday
24. Hindi Prayer : 7.00 p.m. Wednesday
25. Men's Prayer : 7.30 p.m. Friday
26. Discipleship Meeting : 6.00 p.m. Saturday
27. House Meetings : 6.30 p.m. Tuesday & Thursday
28. Special Holy Communion : 6.00 a.m. 1st day of each month
29. Ministers' Meeting : 5.30 p.m. First Saturday
30. Parents' Prayer : 4.00 p.m. First Sunday
31. Night Prayer : 9.30 p.m. Third Friday
32. Fasting Prayer : 9:30 a.m. Second Saturday
33. Holy Communion : Second Sunday Service
34. Youth / Kid Prayer : 10.00 p.m. daily (over phone)
35. Staff Devotion : 9.00 a.m. daily
36. Office : 9.00 a.m. to 9.00 p.m. (except Sundays)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద మేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే బైబిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, **Post Box 2957**
CHEPAUK, CHENNAI - 600 005.
**Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,**
**Cell : 98410 71852, 95661 31858**
**E.mail : biblecor@yahoo.co.in**

### ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

### పన్ను మినహాయింపు

పేద మరియు అనాధ పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| **Account Name** | : | **ECHO OF HIS CALL EDUCATIONAL TRUST** |
| **Account Number** | : | **1023 2923 805** |
| **Bank Name** | : | **STATE BANK OF INDIA** |
| **Branch** | : | **TRIPLICANE, CHENNAI - 600 005** |
| **IFSC Code** | : | **SBIN 0000249** |
| **SWIFT Code** | : | **SBI NIN BB 455** |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## నా జీవితములో దేవుని నడిపింపు మరియు సంరక్షణ!

తనయందు భయభక్తులుగలవారి కోరిక ఆయన నెరవేర్చును కీర్తనలు 145:19

1982 సంవత్సరములో, చెన్నై (మద్రాస్)లోని చేపాక్‌నందు సంఘపరిచర్యను ప్రారంభము చేయుటకు ప్రభువైన యేసుక్రీస్తు కృపతో నన్ను బలపరచాడు. దాని ఆరంభమునుండి, సంఘము నిరంతరము ఆర్థిక పరిమితుల కారణాన అదే విధముగా ఆ ప్రదేశములోని క్రైస్తవ వ్యతిరేకులైన వ్యక్తుల వ్యతిరేకత మరియు అసూయ అను మొదలగు కారణములవలన ఒక ప్రదేశమునుండి మరొక ప్రదేశమునకు మార్పు చెందు సవాళును ఎదుర్కొన్నది.

తుదకు, గాలి ప్రసరణలేని ఒక ఇంటిలోని చిన్న గదిలో మా ఆదివార ఆరాధన కార్యక్రమములను మేము నిర్వహించుచుంటిమి. ఈ ఇల్లు ప్రియ సహోదరుడు, శ్రీ జార్జిగారిది.

ఒక ప్రత్యేకమైన ఆరాధన కార్యక్రమములో, ప్రభువు ఊహించని విధముగా మరియు శక్తివంతముగా అదే స్థలములో మా స్వంత విశాలమైన భవనమును కలిగియుండునట్లు విశ్వసించునట్లు నా ఆత్మను నడిపించాడు. సంఘముతో ఈ విషయమును పంచుకొనునట్లు కూడ ఆయన నన్ను నడిపించాడు మరియు వారి ప్రార్థన సహకారమును కోరునట్లుగా నడిపించాడు. నేను ప్రభువునకు విధేయత చూపి సంఘసహవాస కార్యక్రమము జరుగుచున్నప్పుడు దానిని పంచుకున్నాను.

ఏది ఏమైనా, వినిన ప్రజలు ఎగతాళిచేయుచు మరియు అపనమ్మకముతో స్పందించారు.

. వారి ఎగతాళిదృష్టితో నన్ను కొందరు అవహసించారు.

. మా పేద ఆర్థిక పరిస్థితితో మనము ఆస్తిని కొనుటకు సాధ్యమవుతుందా? అని ఇతరులు ప్రశ్నించారు.

. ఈవిధముగా చెప్పుట ద్వారా కొందరు ఆత్మసంబంధమైన ఒత్తిడిని తీసుకొనివచ్చారు, మనము ధనమును కలిగియున్నప్పటికి, ఖాళీ లేకుండ ప్రజలు నివసించుచున్న ప్రదేశములో ఏ స్థలమునైనా మనము కనుగొనగలమా?

. కొందరు ఈవిధముగా అడుగుచు నన్ను విమర్శించారు కూడ, దేవుని పేరున అటువంటి అసాధ్యముకానటువంటి విషయాలు మాట్లాడుట దైవజనుడికి తగునా?

ఈ ప్రతిస్పందనలన్నియు నన్ను గొప్ప తికమకలోనికి మరియు నిరాశలోనికి నడిపించాయి. ఈ విశ్వాసపు అడుగును అంగీకరించుటకు నాతో నిలిచియుండుటకు నేను ఒక వ్యక్తిని కూడ కనుగొనలేకపోయాను. సాధారణ ప్రజలు ఈ విధముగా ముగించారు, క్రైస్తవ ప్రసంగీకులు అవాస్తవమైన మరియు అంగీకరించని కథలను మాట్లాడము తప్ప వారికి మరొకటి లేదు. వారు దేవుని దర్శనమును చూచుటలో విఫలమయ్యారు.

అయినప్పటికి, నేను అధైర్యపడలేదు. బదులుగా, ప్రభువు నన్ను ఆదరించి ఆయనయందు స్థిరముగా ఆనుకొనుటకు నాకు కృపను ఇచ్చాడు-విశ్వాసమునకు కర్తయు మరియు దానిని కొనసాగించువాడు (హెబ్రీ 12:2). ఆయన తన మాట ద్వారా నా హృదయమును బలపరచాడు.

పురుగువంటి యాకోబూ, స్వల్పజనమగు ఇశ్రాయేలూ, భయపడకుడి నేను నీకు సహాయము చేయుచున్నాను అని యెహోవా సెలవిచ్చుచున్నాడు నీ విమోచకుడు ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడే. కక్కులు పెట్టబడి పదునుగల క్రొత్తదైన నురిపిడి మ్రానుగా నిన్ను నియమించియున్నాను నీవు పర్వతములను నూర్చుదువు వాటిని పొడి చేయుదువు కొండలను పొట్టువలె చేయుదువు. - యెషయా 41:14-15.

దినములు గడిచాయి, దేవుడు ప్రజలందరియెదుట నన్ను ఘనపరచాడు మరియు ఏ స్థలము గురించియైతే నాకు దర్శనమును ఇచ్చాడో అదే స్థలములోనే తన పరిచర్య కొరకు ఆశ్చర్యకరమైన స్థలమును అనుగ్రహించాడు.

అయితే ఒకసారి నేను స్థలమును కనుగొన్న తరువాత, ఆ స్థలమును కొనుగోలు చేయడానికి నా దగ్గర ధనము లేకుండ ఉండెను-ప్రజలు నిరీక్షించిన విధముగానే. నాకు తెలిసిన పలురకములైన ఆధారముల ద్వారా నేను సహాయమును వెదకాను, అయితే ఎవరు ముందుకు రాలేదు. ఎలయనగా నేను ఆర్థికముగా పేదవాడిని కాబట్టి. ఈ నిస్సహాయ పరిస్థితిలో, ప్రభుత్వమే ఆ స్థలమును కొనుక్కొనుటకు కావలసిన ధనమును వ్యక్తిగత భవన అడ్వాన్సుగా నాకు అనుగ్రహించినది, ఎందుకంటే ఆ సమయములో నేను ప్రభుత్వ సేవలో పనిచేయుచుంటిని. దీనిని సాధ్యము చేయుటకు, దేవుడు క్రైస్తవేతరుడైన శ్రీ కన్నన్ మరియు క్రైస్తవ సహోదరుడైన శ్రీ. యమ్. పి. జెయకుమార్‌ను వాడుకున్నాడు.

యేసుక్రీస్తు నమ్మదగినవాడు. యేసుక్రీస్తు అన్ని సమయాలలో దయాళుడు-అన్ని సమయాలలో యేసుక్రీస్తు దయాళుడు! మనము ఎంతటి ఆశ్చర్యకరమైన దేవుడిని మనము సేవించుచున్నాము! ప్రభువు దయాళుడని రుచి చూచి ఎరుగుడి. - కీర్తన 34:8.

ఈరోజు ఈ వర్తమానమును నేను వ్రాయుచున్నదున్నప్పుడు కూడ, నా జీవితము నిరంతరము కఠినముగా మరియు అనేక సవాళ్లతో ముందుకు సాగుచున్నది. నేను ప్రతిదినము సమస్యలచేత మరియు చెప్పలేని భారములచేత దేవుడు ఇచ్చిన అనేక పరిచర్యలను కొనసాగించుచున్నప్పుడు అణగ ద్రొక్క బడుచున్నాను-16 భాషలలో ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికలు, బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు మరియు మూడు భాషలలో ట్రైనింగ్ కోర్సులు, నెహెమ్యా బైబిల్ కళాశాలలు, ప్రతి ఆదివారము ఏడు ఆరాధనలతో కూడుకొన్న మాప్రధాన సంఘము, సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల (గ్రామ ఉన్నత పాఠశాల), సువార్త ముద్రణా యంత్రము, వాటితో సంబంధము కలిగిన అన్ని పరిపాలన బాధ్యతలు.

నేను చెప్పలేనటువంటి వ్యక్తిగత ఇబ్బందులను, సవాళ్లను మరియు ఓటములను పరిచర్యలో మరియు పరిపాలనలో ఎదుర్కొనుచున్నాను. అనేక రాత్రులు నిద్రలేని రాత్రులు, మరియు చాలా రాత్రులు నేను నిద్రపోకుండా ఉంటాను. ఈ కష్టములన్నిటి ద్వారా, నేను నేర్చుకొన్నదేమనగా ప్రభువు మాత్రమే నమ్మదగినవాడు మరియు చీకటి, చెడు ఒత్తిడులు, మరియు నిస్సహాయస్థితులతో నిండిన ఈ లోకములో ఆధారపడుటకు యోగ్యుడు. నేను వ్యక్తిగతముగా విఫలముకాని ఆయన నడిపింపును మరియు దైవిక కాపుదలను అనుభవించాను.

నా ప్రయాణమును తెలియజేయు ప్రసిద్ధిగాంచిన కీర్తన నుండి కొన్ని వరుసలు క్రింద ఇవ్వబడ్డాయి.

చీకటి నన్ను ఆవరించియున్నప్పుడు, నడిపించు, దయచేసి వెలిగించు, నీవు నన్ను నడిపించుము!
రాత్రి చీకటిగా ఉన్నది, మరియు నేను ఇంటికి చాలా దూరముగా ఉన్నాను, నీవు నన్ను నడిపించుము!
నా అడుగులను కాపాడుము, చూచుటకు నేను అడుగుటలేదు
సుదూర దృశ్యం, నాకు ఒక అడుగు చాలు.

నా అనుదిన జీవితము శ్రమలు మరియు కష్టములతో నిండియున్నది, అయినప్పటికీ నేను ఈ భూమిమీద నా పనిని పూర్తిచేసినప్పుడు, నేను నా పరలోక గృహములో ప్రవేశించి నా యజమానుడైన యేసుక్రీస్తును ముఖాముఖిగా చూచెదను మరియు ఆ మహిమగల క్షణములో ఆయనను నేను హత్తుకొందును మరియు నా భూలోక అనుభవములను అతనితో పంచుకొందును అను ఆశీర్వదించబడిన నిశ్చయతను నేను కలిగియున్నాను. ఆ ఆశ్చర్యకరమైన దినముకొరకు నేను ఆశతో ఎదురుచూచుచున్నాను. ఆ దినము గొప్ప దినము! ఆ దినము అత్యంత ఆశీర్వదింపబడిన దినము!



ప్రియమైన స్నేహితుడా, మీరు ఇటువంటి నిరీక్షణను మరియు ఆశను కలిగియున్నారా?

6వ పేజీ తరువాయి భాగము...

. రాజ్యముమీద మనస్సును ఉంచుకొని జీవించుము

. మీరు కలిగియున్నవాటితో దేవుని ఘనపరచుము.

...మీరు దేవునియొక్క అసాధారణమైన అనుగ్రహమును మరియు విజయమును మీ జీవితములోని ప్రతి విషయములోను చూచుదురు.



మీరు దేవునియొక్క అసాధారణమైన అనుగ్రహమును మరియు విజయమును మీ జీవితములోని ప్రతి విషయములోను చూచుదురు.



...దావీదు ఎక్కడికి పోయినను యెహోవా అతనిని కాపాడుచుండెను.

దావీదు ఎక్కడికి పోయినను యెహోవా అతనిని కాపాడుచుండెను. - 2 సమూయేలు 8:6.

2026వ సంవత్సరములో ఇది మీ సాక్ష్యముగా ఉండనిమ్ము-మీరు ఎక్కడికి పోయినను ప్రభువు మిమ్ములను కాపాడును.

ఒకసారి మీకు భయమును తీసుకొనివచ్చిన స్థలమే మీ విశ్వాసమునకు దుర్గముగా మారిపోవును.




దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక, మరియు విజయవంతమైన నూతన సంవత్సరమును కలిగియుండుము!

**********

## గమనిక

మా మొబైల్ నంబర్లను మీ మొబైల్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

- సంపాదకుడు

"Egmore RMS Patrika Channel" RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

*1. Bank : State Bank of India*

Branch : **Triplicane, Chennai-5**
Name : **S. Sam Selva Raj**
A/C No. : **1023 2934 679**
IFSC : **SBIN 00 00 249**
SWIFT CODE : **SBI NIN BB 455**

*2. Bank : ICICI Bank*

Branch : **Anna Salai, Chennai-6**
Name : **Echo of His Call**
A/C No. : **6038 0502 2319**
IFSC : **ICIC 000 6038**

*3. Bank : State Bank of India*

**(This Account is for Tax Exemption for Indians only )**

Branch : **Triplicane, Chennai-5**
Name : **Echo of His Call Educational Trust**
A/C No. : **1023 2923 805**
IFSC : **SBIN 00 00 249**

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**

*****

E.mail : sam@echoofhiscall.org

## ప్రతిధ్వనించు పిలుపు

16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ అంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-   జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్కు లేక డిమాండ్ డ్రాఫ్ట్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.org

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

**Regd. with the RNI under No . 63655/95**
**Licenced to post without pre-payment**
**Postal Regn. No. TN/CH (C) /193/24-26**
**Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26**
**Date of Publication: First week of every month**
**Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS Patrika Channel"**

on 6th JANUARY , 2026

**If un-delivered please return to:**

**ECHO OF HIS CALL (TELUGU)**

**P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.**
**Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766**

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**